క్లుప్తంగా

నేటి నుంచి మంత్రి సీదిరి ప్రచార శంఖారావం

వజ్రపుకొత్తూరు: రాష్ట్ర పశుసంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి, పలాస నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజు శనివారం తన స్వగ్రామం దేవునల్తాడ నుంచి సార్వత్రిక ఎన్నికల ప్రచార శంఖారావం పూరిస్తారని మండల పార్టీ అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యానాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు దేవునల్తాడలోని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు, 11 గంటలకు సూర్యమణిపురం, మధ్యాహ్నం 12గంటలకు పొల్లాడ, ఒంటి గంటకు సైనూరులో ప్రచారం నిర్వహిస్తారని పేర్కొన్నారు. భోజన విరామ అనంతరం సాయంత్ర 3 నుంచి కొమరల్తాడ, 4 గంటలకు కొత్తపేట గ్రామాల్లో ప్రచార పర్వం సాగనుందని తెలిపారు. పార్టీ శ్రేణులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు.

మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ ఔదార్యం



ఆర్థిక సాయం అందజేస్తున్న సభ్యులు

సంతబొమ్మాళి: మండలంలోని కోటబొమ్మాళి ఆర్ఎస్‌కు చెందిన నిరుపేద కొరలాపు సుబ్బమ్మ కుమార్తె పుష్ప వివాహానికి వల్లేవలస మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం ఆర్థిక సహాయం అందించారు. సుబ్బమ్మకు భర్త లేదు. సొంత గృహం లేదు. ఈ నేపథ్యంలో సెంటు భూమి కూడా లేకపోవడంతో మనబడి అసోసియేషన్ తరపున సేకరించిన రూ.40 వేలు అందించారు. అసోసియేషన్ సభ్యులు రెడ్డి సూరిబాబు మాస్టర్, గేదెల శివారెడ్డి, మల్లేశ్వరరావు మాస్టార్, ఇప్పిటి అప్పన్న, జగదీష్, శంకర్, సతీష్, భానుసాయి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు



పూజల్లో పాల్గొన్న మహిళలు

ఇచ్ఛాపురం రూరల్: కేదారిపురం రామచండీ ఆలయం వద్ద శుక్రవారం మహిళలు భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. భజగోవింద అఖండనామ సంకీర్తన యజ్ఞాన్ని దర్శించుకునేందుకు ఆంధ్రా–ఒడిశా ప్రాంతాల నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చారు.

గ్రామ వలంటీర్ల రాజీనామా



ఈఓకు రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు

టెక్కలి: టెక్కలి గ్రామ సచివాలయం–1 పరిధిలోని వలంటీర్లు తిరుమల, లేపాక్షి, జయ, ప్రమీళ, కుమారి తదితరులు శుక్రవారం తమ బాధ్యతలకు రాజీనామా చేశారు. పంచాయతీ ఈఓ మల్లేశ్వరరావుకు రాజీనామా పత్రాలను అందజేశారు. టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ విజయం కోసం తమ వంతు ప్రచారం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ సచివాలయం ఇన్‌చార్జి బాలకృష్ణ పాల్గొన్నారు.

స్వేచ్ఛావతి అమ్మవారికి వార్షికోత్సవ పూజలు



పూజలందుకుంటున్న అమ్మవారు

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి విగ్రహ 5వ వార్షికోత్సవ పూజలను వేదపండితులు శుక్రవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయంలో కొలువైన కృష్ణశిల అమ్మవారి విగ్రహం 5వ వార్షికోత్సం పురస్కరించుకొని ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

మహిళలకు స్వయం ఉపాధిపై శిక్షణ

రణస్థలం: మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించే ప్రక్రియలో భాగంగా చిరుధాన్యాలతో ఆహార పదార్థాల తయారీపై శిక్షణ ఇస్తున్నామని నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి కుప్పిలి వరప్రసాద్ తెలిపారు. మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో ఏపీ నాబార్డు వ్యవసాయ గ్రామీణాభివృద్ధి వారి ఆర్థిక సహకారంతో యూత్ క్లబ్ బెజ్జిపురం ఆధ్వర్యంలో రణస్థలం, లావేరు మండలాలకు చెందిన 60 మంది స్వయంశక్తి సంఘాలకు చెందిన మహిళలకు చిరుధాన్యాలతో ఆహార పదార్థాల తయారీపై శిక్షణ నిర్వహించారు.



పలాస: టెక్కలిపట్నంలో వైఎస్సార్ సీపీ నేతల ఎన్నికల ప్రచారం



ఇచ్ఛాపురం: పదో వార్డులో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి



కాశీబుగ్గ: 2వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న ఇన్‌చార్జి బడగల బలయ్య, బమ్మిడి సంతోష్



సంతబొమ్మాళి: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్

అఖండ మెజార్టీతో గెలిపించండి



సోంపేట: పిరియా విజయను ఆశీర్వదిస్తున్న మహిళ



టెక్కలి: ఫ్యాన్ గుర్తు పై ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్



సోంపేట: బారువ మేజర్ పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎంపీపీ నిమ్మన దాస్, జెడ్పీటీసీ తడక యశోద

సోంపేట: రాష్ట్రంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని మరలా సీఎంను చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్, ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ పిలుపునిచ్చారు. సోంపేట మండలం బారువ మేజర్ పంచాయతీలో శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, జెడ్పీటీసీ తడక యశోద, మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, వైస్ ఎంపీపీ గురాల శ్రీను, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ మద్దు రాజారావు, సర్పంచ్‌లు తడక జోగారావు, యర్ర రజని, ఎంపీటీసీలు తామాడ పద్మావతి, మద్ది సునీత, పార్టీ నాయకులు కర్రి సత్యం, అమర లోకనాథం, వర్మ, పెద్దింటి రాజేశ్వరరావు, బుజ్జి, మేరుగు తిరుపతి రెడ్డి, సత్యరాజ్, తెప్పల ధర్మారావు, దుమ్ము తిరుపతిరావు, జి.శంకర్, గుడియా జోగారావు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి: రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ కోరారు. సంతబొమ్మాళి మండలం మేఘవరం పంచాయతీలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ మెరుగు రాజేశ్వరి, పీఏసీఎస్ చైర్మన్ కెళ్లి జగన్నాయకులు, సర్పంచ్ పి.సునీత రెడ్డి, ఎంపీటీసీ ఎస్.రాజారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పి.మేనకేతనరెడ్డి, పి.శ్రీనివాస్‌రెడ్డి, కె.సతీష్, ఎం.అప్పారావు, నక్క భీమారావు, పి.రామకృష్ణ, మార్పు నాగభూషణరావు, ఎస్.వెంకటేష్, సీహెచ్.చిన్నారావు తదితరులు ఉన్నారు.

టెక్కలి: టెక్కలి ఎన్‌టీఆర్ కాలనీల్లో పలు వీధుల్లో ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ జి.సుజాత, పార్టీ మండల అధ్యక్షుడు కె.అజయ్, పీఏసీఎస్ చైర్‌పర్సన్ ఎస్.సత్యం, ఏపీఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్ యు.విశ్వనాథం, ఎంపీటీసీలు పి.హేమలత, వి.శ్రీధర్‌రెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, వైస్ ఎంపీపీ పి.రమేష్, నాయకులు పి.చంటి, బి.తులసీరావు, ఎస్.శంకర్, దుప్పల శ్రీను, టి.లోకేష్, ఆదినారాయణరెడ్డి, బి.గోవింద్, మురళీరెడ్డి, జి.రాజేష్, పి.మోహన్, నగేష్, బి.గోపాల్, బి.రాజు, బి.కార్తీక్, కె.చిన్నా పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు రూరల్: మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యానాయుడు ఆధ్వర్యంలో వజ్రపుకొత్తూరులో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు, వైస్ ఎంపీపీ వంక రాజు, నాయకులు ఇరోతు హేమంత్, పుక్కళ్ల లక్ష్మణ్, విఘ్నేష్ పాల్గొన్నారు.

పలాస: పలాస ఎంపీపీ ఉంగ ప్రవీణ స్వగ్రామం టెక్కలిపట్నం పంచాయతీలోని టెక్కలిపట్నం, రేగులపాడు, మోదుగులపుట్టి గ్రామాల్లో శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీతో పాటు మండల కమిటీ నాయకులు పైల చిట్టిబాబు, ఉంగ సాయికృష్ణ, దువ్వాడ రవి, బమ్మిడి దుర్యోధనరావు తదితరులు పాల్గొన్నారు.

నందిగాం: ప్రతి పేదవాడికి అండగా నిలిచిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసేలా ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంట్ అభ్యర్థి పేరాడ తిలక్ కోరారు. శుక్రవారం మర్లపాడులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా తనను, టెక్కలి ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జద్యాడ జయరాం, సర్పంచ్ దట్టి తనూజ, నాయకులు కింతల ధర్మారావు, బొమ్మాళి గున్నయ్య, చిన్ని జోగారావు, కణితి నారాయణమూర్తి, దట్టి కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: కొత్తపేటలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీగా పేరాడ తిలక్, ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్‌లను గెలిపించాలని వైఎస్సార్ సీపీ నాయకులు కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ నూక సత్యరాజు, వైస్ ఎంపీపీలు దుక్క రోజారాణి, బోయిన నాగేశ్వరరావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు రోణంకి మల్లేశ్వరరావు, సర్పంచ్ రాంపాత్రుని సావిత్రి, ఎంపీటీసీలు బగాది దివాకర్, బొడ్డు అప్పన్న, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, నాయకులు అల్లు కళ్యాణి, రెడ్డి లక్ష్మణ, పేడాడ వెంకటరావు, రంజాన్ రాజాబాయ్, సుంకరి జనార్దన, ఎస్.వినోద్, తలగాన గణపతిరావు, మెట్ట సింహాచలం, కోతి చిన్నారావు, రాంపాత్రుని శివారెడ్డి పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: మంచిచేసే ప్రభుత్వానికి ప్రతిఒక్కరు మద్దతుగా నిలవాలని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. ఇచ్ఛాపురం పురపాలక సంఘం పరిధిలోని 10వ వార్డులో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, చాత్తాద శ్రీవైష్ణవ కార్పొరేషన్ డైరెక్టర్ రాంజీ, పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, జేసీఎస్ అధ్యక్షుడు సాలిన ఢిల్లీ, యూత్ అధ్యక్షుడు పరపటి కోటి, కౌన్సిలర్లు పి.తేజేశ్వరరావు, ప్రేమ్‌కుమార్, పి.మధుమూర్తి, సీహెచ్ జగన్నాయకులు, పార్టీ నేతలు పిలక సంతు, కాళ్ల సత్యం, నీలాపు ఢిల్లీ, పిలక విజయ్‌భాస్కర్, టెంక లోకేష్, చాట్ల తిరుపతి, గాంధీ, మదన్, లోకనాథం, కిరణ్‌బెహర, ఎండీ షఫీ, ఈశ్వర్‌రెడ్డి, గుజ్జు తారకేష్, రవిబెహరా పాల్గొన్నారు.



వజ్రపుకొత్తూరు: తామాడపేటలో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ నేతలు

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డు ఇన్‌చార్జ్ బడగల బల్లయ్యానాయుడు, మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: మండలంలోని కొమరల్తాడ పంచాయతీ తామాడపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ చింత రాజు, పార్టీ నేతలు మోహనరావు, దశరధరావు పాల్గొన్నారు.



కోటబొమ్మాళి: కొత్తపేటలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



వజ్రపుకొత్తూరు రూరల్: ఇంటింటా ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు



మందస: బహడపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



వజ్రపుకొత్తూరు రూరల్: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ నాయకులు

స్ఫూర్తిప్రదాత జగ్జీవన్‌రాం



కంచిలి: మండల పరిషత్ కార్యాలయంలో జగ్జీవన్‌రాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు

మందస: డాక్టర్ బాబూ జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు శుక్రవారం మందసలో జరిగాయి. ఎంపీడీఓ అరసాడ రఘుపతిరావు, సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏఓ బూరగాన రుష్యేశ్వరరావు, సీసీలు, సీఎఫ్‌లు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: మున్సిపాలిటీ సంతమైదానంలో బాబూ జగ్జీవన్ విగ్రహానికి దళితహక్కుల పరిరక్షణ సమితి పలాస శాఖ కమిటీ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు పిలక కృష్ణారావు, అధ్యక్షుడు తెప్పల పాపారావు, కార్యదర్శి నగిరి తారకరామారావు, ట్రెజరర్ కోన రవికుమార్, ఉపాధ్యక్షులు ఉర్నాన అప్పలరాజు, బోనెల ప్రవీణ్‌కుమార్, ప్రేమ్‌చంద్, శంకరరావు, బోనెల రమణారావు, గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు బోనెల గోపాలరావు పాల్గొన్నారు.

కంచిలి: మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జగ్జీవన్‌రాం జయంతి నిర్వహించారు. ఇచ్ఛాపురం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బి.సుదర్శన దొర, తహశీల్దార్ ఎం.వి.కె.ఎస్.రవి, ఎంపీడీఓ వి.నీరజ, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు. ఎస్సీ కమ్యూనిటీ భవనంలో జగ్జీవన్‌రాం చిత్రపటానికి దళిత సంఘ నేతలు మర్రిపాటి ఆదినారాయణ, శంబాన రామారావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఇచ్ఛాపురం రూరల్: జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా మండపల్లి తోటూరు ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం కొత్తపల్లి సుహాశ్ చంద్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఘనంగా నివాళులు అర్పించారు.



కంచిలి: జగ్జీవన్‌రాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దళిత సంఘ నేతలు



మందస: జగ్జీవన్‌రాం చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న అధికారులు



కాశీబుగ్గ: జగ్జీవన్‌రాం విగ్రహానికి పూలమాల వేస్తున్న దళిత హక్కుల కమిటీ సభ్యులు



ఇచ్ఛాపురం రూరల్: ఎం.తోటూరు ప్రాథమిక పాఠశాలలో జగ్జీవన్‌రాం జయంతి వేడుకల్లో విద్యార్థులు

వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యం



నందిగాంలో ప్రచార కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కాయల వెంకటరెడ్డి, పేరాడ తిలక్

నందిగాం: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ల విజయమే ధ్యేయంగా పనిచేయాలని టెక్కలి నియోజకవర్గ పరిశీలకుడు, ఏపీ మారిటం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో నందిగాంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మండల ముఖ్య కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మళ్లీ విజయం సాధించడం ఖాయమని, అన్ని సర్వేలు ఇదే విషయాన్ని తెలియజేస్తున్నాయని చెప్పారు. టెక్కలిలో అచ్చెన్నాయుడి ఓటమి ఖాయమన్నారు. అనంతరం ప్రచార కరపత్రాలను తిలక్‌తో కలిసి ఆవిష్కరించారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జద్యాడ జయరాం, మాజీ ఎంపీపీలు కురమాన బాలకృష్ణారావు, కింతల ధర్మారావు, యర్ర చక్రవర్తి, సర్పంచ్‌లు పోలాకి మోహనరావు, కూన శాంతారావు, కవిటి ఎర్రన్న, మళ్ల సీతారాం, బోరుభద్ర సోమేశ్వరరావు, పొందల లక్ష్మణరావు, ఎంపీటీసీ పిన్నింటి జయరాం, ప్రత్యేక ఆహ్వానితుడు చిన్ని జోగారావు, నాయకులు అంబోడి విష్ణు, రేగల కూర్మారావు, కణితి నారాయణమూర్తి, బొమ్మాళి గున్నయ్య, పడ్డ బుల్లినాయుడు, తమిరె దేవేంద్ర, కణితి గిరి, దాలయ్య, మడపాల తిరుపతిరావు, రోణంకి ధర్మారావు, అట్టాడ సీతారాం పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎన్నికల ప్రక్రియ



మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి సుదర్శన దొర

కంచిలి: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియను క్షేత్రస్థాయి నుంచి పకడ్బందీగా చేపట్టాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బి.సుదర్శన దొర అన్నారు. కంచిలి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల విధుల్లో ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో తహశీల్దార్ ఎం.వి.కె.ఎస్.రవి, ఎంపీడీఓ నీరజ, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగం పౌరుల బాధ్యత



ఇచ్ఛాపురం రూరల్:టి.బరంపురంలో మానవహారం చేస్తున్న మహిళలు

టెక్కలి రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటుహక్కు వినియోగించుకోవాలని టెక్కలి సీఐ పి.పైడయ్య తెలిపారు. శుక్రవారం సిబ్బందితో కలిసి బూరగాంలో ఎన్నికల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున గొడవల్లో ఇరుక్కోవద్దని హితవుపలికారు.



టెక్కలి రూరల్: అవగాహన కల్పిస్తున్న సీఐ పైడయ్య

నిర్భయంగా ఓటు వేద్దాం

ఇచ్ఛాపురం రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సీసీ డి.లక్ష్మీ పిలుపునిచ్చారు. వైఎస్సార్ కారంత్రి పథం ఆధ్వర్యంలో శుక్రవారం ఈదుపురం, బలరాంపురం, టి.బరపురం పంచాయతీల్లో ఓటు హక్కుపై ప్రచారం నిర్వహించారు. మహిళలతో కలిసి ర్యాలీలు, మానవహారం నిర్వహించారు.

నేడు మండల సమావేశం

ఇచ్ఛాపురం రూరల్: స్థానిక మండల పరిషత్ అభివృద్ధి సమావేశ మందిరంలో శనివారం ఉదయం 11 గంటలకు సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ బోర పుష్ప అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

9న జనజాగృతి ఉగాది సంబరాలు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని జనజాగృతి సాహితీ సాంస్కృతి సమాఖ్య 67వ ఉగాది సంబరాలు ఈ నెల 9న నిర్వహించనున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు తెప్పల కృష్ణమూర్తి, అధ్యక్షుడు లఖినాన వెంకటాచలం తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పలాస లయన్స్ హాల్ వేదికగా జరిగే కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.